
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
18 సెప్టెంబర్ 2025
పేజీలు : 08





## జిల్లా కలెక్టర్, ఎస్పీలకు అభినందన

- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 17(జనం సాక్షి):** బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రసంగించారు. ఈ సందర్భంగా విప్ జిల్లాలో యూరియా పంపిణీ (సరఫరా) లో నిమగ్నమై రైతులకు క్షేత్రస్థాయిలో వేగంగా పారదర్శకంగా సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన పుర ప్రముఖులు, అధికారులు, విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, హార్టికల్చర్ అధికారి మరియన్న, మైనారిటీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాఘవరెడ్డి, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వరరావు,అన్ని విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** హనుమకొండ అదాలత్ కూడలిలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులుహనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ అదాలత్ కూడలి లో తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు అమరవీరుల స్థూపం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద నుండి హనుమకొండ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా పాలన వేడుకలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ అమరవీరులు, ప్రజా పాలన, జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రసంగించారు. కాగా అంతకుముందు కలెక్టరేట్ కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించగా కలెక్టరేట్ వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండీ. అజీజ్ ఖాన్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

- మహనీయుల త్యాగఫలమే మన తెలంగాణ
- రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, మహనీయుల త్యాగఫలమే మన తెలంగాణ అని తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలకు ఆయణ ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 సంవత్సరాల క్రితం తెలంగాణ గడ్డపై రాచరికానికి, నియంతృత్వానికి, పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా సాయుధ వీరులు నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను ముట్టడించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం సెప్టెంబర్ 17, 1948న మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైందన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు అని పేర్కొన్నారు. తెలంగాణ అంటే త్యాగం, ఆ త్యాగాలకు ఆద్యులు దొడ్డి కొమురయ్య, వరంగల్ కు చెందిన షేక్ బందగి భాను నాయక్ లు అని, వారికి నివాళులర్పించారు.తమ ప్రాణాలను ఒడ్డి సాయుధ పోరాటానికి ఊపిరి పోసిన నాటి సాయుధ పోరాటంలో ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. సర్వం కోల్పోయినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయక ఆనాటి సాయుధ పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఉద్యమ కాలంలో తెలంగాణ ఆకాంక్షలను గళమెత్తి వినిపించిన అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గీతాన్ని మన రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించి, తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహన్ని గత సవంత్సరం డిసెంబర్ 9న అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కాశీ పండితులచే ప్రతి రోజు నిర్వహించిన సరస్వతి నవరత్న మాలా హారతి పుష్కరాలకు హైలెట్ గా నిలిచిందన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ, దసరా సంబురాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని, బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని, పూల పండుగని, మహిళలు పెద్దఎత్తున బతుకమ్మను పేర్చి ఆట, పాటలతో కొలిచే వేడుకని, ఈ పండుగలను మహిళలు ఘనంగా జరుపుకోవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 8 వేల 129 మహిళా స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా మిగతా 10లో..




## ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ రూరల్,సెప్టెంబర్17(జనం సాక్షి) :** సమాజంలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సిటి ఫంక్షన్ హాల్లో బుధవారం సాయంత్రం ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది.జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే,కలెక్టర్ కు ఎన్ సి సి విద్యార్థులు ఘన స్వాగతం పలికి,గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,సమాజ అభివృద్ధికి విద్యనే మూలమని,ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీయడానికి గురువులు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. ఉపాధ్యాయుల కృషితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో బాలశక్తి కార్యక్రమం విజయవంతం కావడంలో ఉపాధ్యాయుల పాత్ర విశేషమన్నారు.గత రెండు సంవత్సరాలుగా నిర్మల్ జిల్లా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో మిగతా 10లో..

## ఘనంగా ప్రజా పలన దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి



తొర్రూరు సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజల త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, తెలంగాణ అభివృద్ధి దిశగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భట్టు నాయక్ , డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

## ఎట్టకేలకు సమ్మె విరమించిన పారిశుద్ధ్య కార్మికులు



నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్17,(జనంసాక్షి): నిర్మల్ మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎట్టకేలకు బుధవారం సమ్మె విరమించారు. గత మూడు రోజులుగా కార్మికులు వేతనాల కొరకు సమ్మె బాట పట్టారు. దీంతో పట్టణంలోని పలు వార్డుల్లో మురికి కాలువలు, రోడ్ల పై చెత్తతో పట్టణమంతా పారిశుద్ధ్యం లోపించి మురికిమయమైంది. బుధవారం కార్మికులతో చర్చించి ఒకనెల వేతనం చెల్లిస్తామని. మిగతా పెండింగులో ఉన్న వేతనాలను త్వరలోనే చెల్లించేందుకు పై అధికారులతో మాట్లాడి బకాయిలను చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మెను విరమించి విధుల్లో చేరారు. పారిశుద్ధ్య కార్మికులు సమ్మె విరమించి విధుల్లో చేరడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఉద్యాన అధికారి స్పందన

ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి): రైతులు యంత్రాలపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని ఉద్యాన అధికారి ఎం.స్పందన సూచించారు. బుధవారం మండలంలోని దిలావర్పూర్, ఇక్బాల్పూర్ గ్రామాలలోని వ్యవసాయ క్షేత్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పిచికారి విధానంతో సమకూరే లాభాలను రైతులకు వివరించారు. నీటి ఆదాతో పాటు పంటకు సరిపడా నీరు అందుతుందని అన్నారు. అలాగే రైతులు బిందు సేద్యంపై ప్రభుత్వం ఇచ్చే రాయితీని సద్వినియోగం చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, చిన్న, సన్న కారు, బీసీ రైతులకు 90 శాతం రాయితీ వర్తించనున్నట్లు తెలిపారు, 5 ఎకరాల పైబడి భూమి కలిగిన రైతులకు 80 శాతం రాయితీ వర్తిస్తుందని, పామ్ ఆయిల్ పంట వేసుకొని పిచికారి యంత్రాన్ని అమర్చుకొనుదలచిన రైతులు ఉద్యాన శాఖను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.



## నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



తొర్రూరు, సెప్టెంబర్ 17 (జనంసాక్షి): భారతీయ జనతాపార్టీ ( బీజేపీ) ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకా విష్కరణ , ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ విమోచన దినం అని, నిజాం రజాకార్ల నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు అని, పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావు దొర పాలన అంతమై దాదాపు రెండేళ్లు దగ్గరికొచ్చిందని కానీ పాలకుర్తి నియోజకవర్గంలో దొరల పాలన పోయి దొరసాని పాలన వచ్చిందని, నియోజకవర్గ ప్రజలకు ఇంకా స్వేచ్ఛ లభించలేదని,ఇంకా భానిస బ్రతుకు పోలేదని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఈదొర దొరసాని పాలన నుండి విముక్తి కల్పించేందుకు బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు. నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ పురోగతి సాధిస్తోంది అని, నరేంద్ర మోడీ నాయకత్వమే ఈ దేశానికి శ్రీరామరక్ష అని తెలిపారు. కరోనా విపత్తు వేళ ప్రపంచం మొత్తం అతలాకుతలం అయితే ప్రపంచం మొత్తం కరోనా నివారణ మందులు అందించి భారత్ ను విశ్వ గురువు స్థానంలో నిలిపారు అని కొనియాడారు. మోడీ గారి జన్మదినం సెప్టెంబర్ 17నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, రంగు రాములు, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు,పెదవంగర మండల అధ్యక్షుడు కట్కోజు భాస్కరా చారి, జిల్లా, మండల , వివిధ మోర్చాల బాధ్యులు కొలుపుల శంకర్,ఆలిసేరి రవిబాబు, గడల శేఖర్, ఆర్.రాజకుమార్,కాగు నవీన్,గంధం రాజు,గట్ల భరత్, నూకల నవీన్,నడిగడ్డ సందీప్, విష్ణు,మంగళపల్లి యాకయ్య, సురేష్, సుధాకర్, విజయ్ కుమార్,నడిగడ్డ ఉపేందర్, జగదీష్, వెంకటేష్,, అశోక్,ఛలపతి రాజ్, శివ గణేష్, సంతోష్,ఉదయ్, అనసూయ,గంధం తులసి, శ్రీరాములు, వినయ్ కుమార్,పాల్సన్,నరేష్,అంజనీ ప్రసాద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు జరిగింది విద్రోహమే




వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : తెలంగాణకు జరిగింది ముమ్మాటికి విద్రోహమేనని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ అన్నారు . ఈరోజు ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ ఏరియా విద్యానగర్ లో పార్టీ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు . దయాకర్ మాట్లాడుతూ స్వతంత్ర తెలంగాణ సంస్థానం లో నైజం నవాబు రజాకారులకు భూస్వాములకు దేశముక్ ల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నాటి కమ్యూనిస్టు పార్టీ జరిపిన విరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అణచివేత కోసమే నెహ్రూ సైన్యాలు తెలంగాణను ఆక్రమించాయని ఆయన అన్నారు. సాయుధ పోరాటం ద్వారా భూస్వాముల నుండి ప్రజలు లక్షలాది ఎకరాలు స్వాధీనం చేసుకొని సాగు చేసుకున్నారన్నారు. తెలంగాణ సంస్థానంలో కమ్యూనిస్టు పార్టీ ఆధిపత్యం పెరిగితే స్వతంత్ర రాజ్యం గా ప్రకటించుకునే ప్రమాదం ఉందని నైజాం నవాబు, నెహ్రూ కుమ్మక్కై, వందలాది కమ్యూనిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను హత్య చేశారని ఆయన తెలిపారు. ఆపరేషన్ పోలో పేరిట, జరిగిన హత్యాకాండకు నాటి హోం మంత్రి వల్లభాయ్ పటేల్ నాయకత్వం వహించాడన్నారు. నేడు దేశాన్ని ఏలుతున్న మోడీ ప్రభుత్వం భార తీయ జనతా పార్టీ నాయకులు ఈ పోరాటాన్ని ముస్లిం రాజుల హిందూ ప్రజల మధ్య ఘర్షణగా చూపిస్తు విమోచన దినంగా చెబుతున్నారని ఇది ముందు ముందు రాష్ట్రంలో మైనార్టీ ప్రజలపై దాడులకు పాల్పడడానికి నని ఆయన అన్నారు . దేశంలో రోజురోజుకు పెరుగుతున్న హిందూ ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా విశాల ప్రజ ఉద్యమం మాత్రమే ప్రత్యామ్నాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు ఐఎఫ్టీ నాయకులు మహమ్మద్ ఖాన్ గద్దల ప్రభాకర్, అక్బర్ తదితరులు మాట్లాడారు . న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మల్లో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు



నిర్మల్ బ్యూరో,సెప్టెంబర్ 17,(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణను నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించుకున్నారు. ఎంతోమంది యోధుల పోరాటంతో నిజాం, రజాకార్ల నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందని, అందుకే బీజేపీ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తోందని అన్నారు. నిజాం పాలన నుండి విముక్తి లభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయితో పాటు తాజా మాజీ కౌన్సిలర్లు, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**జిల్లా పార్టీ కార్యాలయంలో :** జిల్లా కేంద్రంలోని బీజేపీపార్టీ కార్యాలయంలో ఆపార్టీ నేతలు అంజు కుమార్ రెడ్డి, అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ వల్లభ్బాయ్ పటేల్ కృషి వల్లే 1948లో నిజమైన స్వాతంత్ర్యం లభించిందని,నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి లభించిందని అన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** బిజెపి ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని నిజాం రజాకార్లు వదిలి వెళ్ళలేదు నిజాం రజాకారుల దోపిడీ అరాచకాల నుండి తెలంగాణ ప్రజలను సర్దార్ వల్లభభాయ్ పటేల్ నిర్వహించినటువంటి ఆపరేషన్ ఫోలో ద్వారా నిజాం రజాకార్లు తలొగ్గి హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని 1948 సెప్టెంబర్17 నాడు విముక్తి చేయడం జరిగింది. అనంతరం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడ్ సెంటర్లో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి కిసాన్, మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి ఆచార్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, సీనియర్ నాయకులు సదానందం బొల్లెపల్లి రాజు, బయ్య రాజు, పీసాల సాంబయ్య, జక్కుల మహేందర్, రాచర్ల నరేష్, భూత్ అధ్యక్షులు మాచర్ల స్వామి, బయ్య శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, పిట్టల స్వామి, పోగుల యాదగిరి, కోరుకొప్పుల ప్రశాంత్, బత్తిని వీరస్వామి, బూర దశరథం, కాడబోయిన సునీల్, కొన్నే రాజేందర్, బూర రామనాథం, కొన్ని రాజు, గోనె రాజు, నకాతి యుగంధర్, బలబద్ర దినేష్, ఊకంటి శ్రీనివాస్ రెడ్డి, కందికొండ ప్రవీణ్, కందకట్ల దిలీప్, కుక్కల సదయ్య,గుండెబోయిన రఘుపతి, టెంకురాల రామారావు, బలబద్ర సాయిరాం,వరికెల రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**నెరడిగొండ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** నిజాం చెర నుంచి తెలంగాణ విముక్తి పొంది అఖండ భారత్ లో విలినమైన సెప్టెంబర్17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రోజున మండలం లోని ఆయా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాచరిక పాలన నుండి విముక్తి పొంది తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన ఆరంభమైన రోజు నేడు సువిశాల భారతావనిలో తెలంగాణ అంతర్భాగమైన రోజును పురస్కరించుకొని అధికారులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొని ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా

## రోగులకు పండ్లు పంపిణీ

- బీజేవైఎం మండల అధ్యక్షులు చెల్పూరి రాజు ఆధ్వర్యంలో



**గూడూరు, సెప్టెంబర్17 (జనంసాక్షి):** దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా బుధవారం గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బీజేవైఎం మండల అధ్యక్షులు చెల్పూరి రాజు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా చెల్పూరి రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని,సంక్షేమ పథకాలకు,ఆయన చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు, యువకులు,ఆకర్షితులై భారతీయ పార్టీలో చేరుతున్నారని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి,తెలంగాణలో బిజెపి జెండా రెపరెపలాడే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలనీ,బిజెపి పార్టీలో పనిచేసే పార్టీ కార్యకర్తకు,భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి నల్లగొండ అనిల్,పడాల నాగరాజు,ముత్యం సురేష్, సంపత్,శివరాత్రి రాజు, శ్రీనివాస్, మాదారపు సాంబయ్య,రాగి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణం పాత బస్టాండ్ వద్ద, రైల్వే స్టేషన్ వద్ద బీజేపీ పట్టణధ్యక్షురాలు దార కళ్యాణి జాతీయ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విమోచన దినోత్సవం ఎందరో ప్రాణత్యాగాలతో, భారత సైన్యం యొక్క కృషి తెగింపు వల్లనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఎమాజీ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రావణ్, బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల శంకర్, ఎస్సీ మోర్చా జిల్లాకార్యవర్గ సభ్యుడు ఎరుకల నర్సింగ్, పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత, భాష బోయిన యుగేందర్, పట్టణ కోశాధికారి సంతోష్ అగర్వాల్, షేక్ గౌస్ బాబా, సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి, పుల్లె ప్రశాంత్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజా పాలన దినోత్సవం జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహి ంచారు. బుధవారం ఈ సందర్భంగా తాహసిల్ కార్యాలయంలో తహసి ల్దార్ సుజాత రెడ్డి, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ సిహెచ్. అజయ్ కుమార్, మండలాభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రత్నాకర్ రావు,



వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పడిగల సహకార సంఘం కార్యాలయంలో ఆ సంఘం చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి లతోపాటు పలు అధికారులు ఆయా ప్రభుత్వ కార్యాల యాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజాపాలన దినోత్సవం జరుపుకున్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అబ్దుల్ హై, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన, మండల వనరుల కార్యాలయంలో ఎంఈఓ చంద్రశేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. జాతీయ గీతం ఆలపించారు. ఈకార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ప్రకాష్, ఎంపీవో శ్రీనివాస్, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నల్లగుంటలో విశ్వకర్మ జయంతి వేడుకలు

**ములుగు/వెంకటాపూర్,సెప్టెంబర్17(జనంసాక్షి):** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ సీతరామ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో భగవాన్ విశ్వకర్మ భగవాన్ కి ఆలయ అర్చకులు ముడుంబై వంశికృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈసృష్టిలోనే విశ్వకర్మ ముఖ్యమైనవారు మానవుడు చేసే ప్రతీ పనిముట్టు విశ్వకర్మ భగవాన్ ప్రసాదించినవే ఒక రకంగా చెప్పాలంటే విశ్వకర్మ లేనిదే విశ్వంబులేదురా అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు సకినపెల్లి పెద్ద నర్సయ్య,అధ్యక్షులు గుగ్గిల్ల రమణయ్య,రామగిరి శ్రీనివాస్,సకినపల్లి మురళి,విజయగిరి ప్రభాకర్,చంద్రయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండ అని బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి తాజామాజీ సర్పంచ్ డోలే సురేష్ అన్నారు. బుధవారం ఆయన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ సహకారంతో మంజూరైన 25,500/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారురాలు అయిన దుగుట శివానికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నియోజకవర్గ ప్రజలను సొంత బిడ్డలుగా భావించి, వారికి ఎప్పుడు ఏకష్టం వచ్చినా తాను ఉన్నానంటూ ముందుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సి సెల్ నియోజకవర్గ వైస్ చైర్మన్ కాసిపాక విజయ్ పాల్గొన్నారు.

# తహసిల్దార్‌కు సన్మానం

**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మండలంలో గ్రామ పాలన అధి కారులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తాహసిల్దార్ సుజాత రెడ్డి ని శాలువాతో సత్కరించారు. బుధవారం తాహసిల్దార్ కార్యాలయంలో



ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుజాత రెడ్డి మాట్లాడారు. గ్రామ పాలన అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**చిట్యాల సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ, ఏబీవీపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, ఏబీవీపీ నగర కార్యదర్శి ముష్కి అజయ్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ప్రజలను, మహిళలను, ఆడబిడ్డలను చూడకుండా ఆనాటి రజాకార్లు నానా చిత్రహింసలు పెడుతూ ఒక రాక్షస ఆనందాన్నీ అనుభవించారు. జాతీయ జెండాను ఎగరవేయాలని ఎంతోమంది ప్రజలు సంకల్పిస్తే వారిని ఎక్కడికక్కడే చంపేయడం జరిగిందని ,మరణకాండ సృష్టించినటువంటి ఈ రజాకార్ల నుండి విమోచనం కల్పించినటువంటి ఘనత మన సర్దార్ వల్లభాయ్ పటేల్ కే దక్కుతు ందని ,ఆయనే మన తెలంగాణ రాష్ట్రానికి జాతిపిత అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో నాయకులు చెక్క నరసయ్య, సుద్దాల వెంకట రాజ వీరు, గజనాల రవీందర్, గుండ సురేష్, మైదం శ్రీకాంత్, చింతల రాజేందర్ ,నల్ల శ్రీనివాస్ రెడ్డి, గోపగాని స్వామి, మార్త అశోక్ ,కదం రాజు, కేంసారపు ప్రభాకర్, వల్లాల ప్రవీణ్ ,సాధ సదానందం, ఐలయ్య,శశివర్ధన్, అభిరామ్, సాయి చరణ్ పాల్గొన్నారు.

## టేకుమట్ల మండల కేంద్రంలో

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**టేకుమట్ల సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** టేకుమట్ల మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా దినోత్సవం సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేశారు అనంతరం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహి చారు అనంతరం గుర్రపు నాగరాజు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ప్రార్థించారు ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మం డల ప్రధాన కార్యదర్శి గాజుల అజయ్ ,బిజెపి జిల్లా నాయకులు బట్టల మొగిలి చిలుక మహేందర్ గారు వివిధ గ్రామాల బూతు అధ్యక్షులు, మంద వెంకటేష్, ఆరె అశోక్, బొడ్డు రాజేందర్, సుంకర రామ్మోహన్ రావు, ధనవేన కుమార్, వెంకటేష్, రాజు బీజేవైఎం మండల నాయకులు ఆవుల అనిల్, అరుణ్ కుమార్, హరీష్ కార్య కర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గౌడ సంఘం ఎన్నిక

**కడెం సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామం లో నూతన గౌడ సంగం ఆధ్వర్యంలో అధ్యక్షులు, కోశాధికారులను ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా బొంగు చిన్న వెంక టేష్ గౌడ్, కోశాధికారి గా పంజాల రాజు గౌడ్ ని సభ్యులుగా గాజర్ల రాజేష్ గౌడ్, పెగ్గెర్ల నారాయణ గౌడ్, పెగ్గెర్ల రామగౌడ్, బట్టి నారాయణ గౌడ్, గుగ్గిళ్ల బుచ్చాగౌడ్, మర్రిపెల్లి రమేష్ గౌడ్, బజాగోని రాజగౌడ్, బొంగు లక్ష్మి పతి గౌడ్, పొడేటి లస్మగౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నుకున్న వారికి గౌడ కులస్తులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా విశ్వకర్మ జయంతి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్ర హ్మేంద్ర స్వామి ఆలయం వద్ద బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రా హ్మణ సంఘం నెన్నెల మండల అధ్యక్షుడు దురిశెట్టి రవీంద్ర చారి విశ్వకర్మ జెండా ఆవిష్కరించి సంబరాలు ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, భజన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సుద్దాల జగన్మోహన్ చారి, చెన్నోజు శ్రీనివాస్ చారి, కల్వచర్ల సురేష్ చారి, తాడూరి భాస్కర్ చారి, పూసల సత్తన్న చారి, జంబోజు మనోహర్ చారి, దురిశెట్టి రాజమౌళి చారి, చొక్కాల నాగన్న చారి, తాడూరి సంతోష్ చారి, తాడూ రు గణేష్ చారి, చెన్నోజు శంకరయ్య, గురజాల రవీందర్ చారి, బైరాగి అంజన్న చారి, ఆత్మకూరు చంద్రయ్య చారి, రేవెల్లి రాములు చారి, దురిశెట్టి అంజన్న చారి, చిన్నోజి వెంకటస్వామి చారి, చిన్నోజు రమేష్ చారి, రేవెల్లి సురేష్ చారి, ఆలయ పూజారి దురిశెట్టి మాధవాచారి, భక్తులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంభిం చామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 360వ సారి నాగుల నాగేష్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు బిమిని కనకయ్య, సకినాల రాజేశ్వర్ రావు, నిచ్చకోలా గురుస్వామి పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు

**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు చుంచు భూమన్న నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. బుధవారం పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో చుంచు భూమన్న బిజెపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆశయాలకు ఆకర్షితుడై చేరాను అన్నారు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో బిజెపి పార్టీలో చేరేందుకు అతి త్వరలో ప్రణాళికలు చేయనున్నట్లు తెలిపారు. జి ల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ భూమన్న చేరిక తో పార్టీకి బలాన్ని చేకూరిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**కడెం సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** కడెం మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సీతా రామాలయం వద్ద విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశం సదానందం బ్రహ్మచారి నాగరాజు మురళి అంజన్న మహేందర్ నరసింహ చారి కృష్ణ హరికృష్ణ పరమేశ్వర్ స్వామి పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**కాసిపేట సెప్టెంబర్17 (జనంసాక్షి):** కాసిపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రజాపాలన దినో త్సవం ఘనంగా నిర్వహించారు. జాతీ య జెండాను ఎంపీడీవో సత్యనారా య ణ సింగ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ సునీల్ దేశ్ పాండే, డిప్యూటీ తాసిల్దార్ అంజయ్య, ఎంపీ ఓ, సప్తార్ అలీ, సూపరింటెంట్ లక్ష్మయ్య, సీని యర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారా యణ, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, శ్రీదేవి, ఏపీవో నవీన్ కుమార్, కార్యాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

- ఒకే పార్టీ ఆధ్వర్యంలో రెండు జెండాల ఆవిష్కరణ
- బయటపడ్డ వర్గ పోరు

**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని హరినాయక్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యానగర్ కాలనీలోని పద్మశాలి సంఘ భవనంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యప్ప ఆలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని వేరువేరుగా జాతీయ జెండాలను ఆవిష్కరించి నిర్వహించడంతో ఒక్కసారిగా ఆ పార్టీలోని వర్గ విభేదాలు బయటపడ్డట్లయి%శ%ది. బిజెపి పార్టీలో వర్గ విభేదాలు ఒక్కడంతో పట్టణంలో ప్రధానంగా రచ్చబండ చర్చలు జరుగుతున్నాయి. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, అసెంబ్లీ నాయకుడు అజ్మీర హరినాయక్, బొప్పారపు సత్యవతి, పడాల రాజశేఖర్, తోకల బుచ్చన్న యాదవ్, టేకు ప్రకాష్, ఉపేందర్, రవీందర్ గౌడ్, నాయని సంతోష్, అనల్ రావు, పడిగెల అశోక్, అంకం మహేందర్, కీర్తి మనోజ్, ఎనుగందుల నారాయణ, శ్రీనివాస్, లక్ష్మణ్, అశోక్, శ్రీధర్, పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని స్మరించుకుందాం

- సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని స్మరించుకొని విలీన దినోత్సవం జరుపుకుందామని బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల సిపిఐ కార్యదర్శి కొండు బానేష్ అన్నారు. బుధవారం తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ ముందు జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనూ, పోరాటంతోను సంబంధం లేని మతోన్మాద శక్తులు ఇవాళ తెలంగాణ చరిత్రకు మతం రంగును పులుముతూన్నాయని మండిపడ్డారు. ప్రజా పీడకులైన దొరలు, దేశ్ ముఖ్ లతో పోరాడిన చరిత్ర కమ్యూనిస్ట్ లదే అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవిక గాధ నేటి యువతరానికి తెలియజేయాల్సిన ఉందన్నారు. హైదరాబాద్ సంస్థానం ఏలుబడిలో ప్రజల మాతృభాషకు గౌరవం దక్కలేదని, ఉద్యోగాలు లేవని, భాష పట్ల వివక్ష కొనసాగిందన్నారు. నిజాం తాబేదారులకు ప్రజలు వెట్టిచాకిరి చేయాల్సి వచ్చేదని అన్నారు. ఈ కష్టాల కడలి నుంచి బయట పడాలని ఆలోచిస్తున్నా క్రమంలో ఆంధ్ర మహాసభ ఉద్యమం ప్రారంభమైందన్నారు. కమ్యూనిస్టు పార్టీ గ్రామాల్లో ప్రజలను సంఘటితం చేసి భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని నిర్మించి, రైతుల పంటలను భూస్వాములు లాక్కుంటున్న తరుణంలో ప్రజలు తిరగబడ్డారన్నారు. చేతికి దొరికిన ఆయుధంతో దొరల గుండాలను తరిమి కొట్టారన్నారు. అనంతరం 1947 సెప్టెంబర్ 11న కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందని, ప్రజలు బందూకులు చేతబట్టి దొరలను గడగడలాడించారన్నారు. ఇలాంటి మహత్తరమైన సాయుధ పోరాట చరిత్రను అభాసుపాలు చేసి వక్రీకరించడం ద్వారా రాజకీయ లబ్ధిని పొందాలని బీజేపీ చూస్తుందన్నారు. ఈ మతోన్మాద శక్తులను ఓడించేందుకు తెలంగాణ సమాజం ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, ఏఐటియుసి గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్యు మొగిలి, నీలాయపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి ఎడ్ల గోపాల్, సిపిఐ చంద్రపల్లి గ్రామ కార్యదర్శి కొండు సాయికుమార్, కిష్టంపేట్ సిపిఐ గ్రామ కార్యదర్శి కామెర దుర్గయ్య, తాండూర్ సిపిఐ గ్రామ కోశాధికారి కరవేన కళ, నాయకులు ముత్తి శంకర్, గాజుల దేవయ్య, మీసాల సన్యాషి, బొంతల భూమయ్య, కొండు రాజేశం, నజీర్ ఖాన్, మాయకుల మల్లక్క, శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# పరకాల అమరుల చరిత్ర భావితరాలకు స్ఫూర్తి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్య తగలదని, అమరుల త్యాగం మరువలేనిదని పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇక్కడి అమరవీరుల చరిత్ర భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామం, అమరవీరుల స్మారక భవనం నందు నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం,రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైనతెలంగాణ సెప్టెంబర్ 17 శుభదినం రోజున జరుపుకుంటున్న "ప్రజా పాలన దినోత్సవం" శుభాకాంక్షలు తెలియజేశారు.అప్పటి ప్రధానమంత్రి జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలో హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి, యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు కల్పించారని అన్నారు.పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్యత గల ప్రాంతం,అమరుల త్యాగం మరువలేనిది అని,పరకాల అమరుల చరిత్ర ద్వారా భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు.అదేవిధంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో తెలంగాణ ప్రజలు నయా నిజాం (కేసీఆర్) నిరంకుశ పాలనను అంతమెందించి, ప్రజా పాలన తీసుకువచ్చిన సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు .రైతులు, మహిళలు, యువకుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు సన్నబియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్ లు, వడ్డీ లేని రుణాలు, అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల

- ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సంబరాలు
- రామాలయంలో బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**కడెం సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** కడెం మండల కేంద్రంలో బుధవారం రోజున కడెం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని బిజెపి కడెం మండల అధ్యక్షుడు కాశ వేణి శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు.అనంతరం భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కడెం మండల కేంద్రంలో ఉన్న రామాలయంలో అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చన పూజా కార్యక్రమా లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ విమోచన దినోత్సవం ఈరోజు తెలంగాణ ప్రజలు జరుపుకోవడానికి నాడు ఎంతోమంది అమరవీరులు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రజాకారుల నుండి విమోచనం కల్పించడం కోసం చాలామంది అమరవీరులు ప్రాణ త్యాగం చేశారని, వారు చేసిన ప్రాణ త్యాగాల వల్ల ఈరోజు తెలంగాణ ప్రజలు విమోచనని కలిగి ప్రశాంతంగా ఉన్నారని వారి త్యాగాలను గుర్తుచేసుకొని స్మరించుకున్నారు. అలాగే దేశ ప్రధాన మంత్రి మోడీ జన్మదినం సందర్భంగా అర్చన నిమిత్తం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పలువురు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపు కున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ మోహన్ నాయక్ సీనియర్ నాయకులు జక్కుల సత్తన్న మండల ప్రధాన కార్యదర్శులు పి శ్రీరామ్ రాపర్తి శ్రీనివాస్ మండల నాయకులు కళ్లెం రమణారెడ్డి డి తిరుమలయ్య పాలకుర్తి నగేష్ మాదాసు నరసయ్య ఎన్ ప్రసాద్ ములికి కృష్ణ కర్ణాటక భీమన్న గట్ల నల్లగొండ కొండయ్య బైరి రమేష్ వెంకటేష్ రాజేష్ శనిగరపు లక్ష్మణ్ బుర్ర సాయి గౌడ్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 17(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో నేడు విశ్వకర్మ జయంతి ఉత్సవాలను జిల్లా అధ్యక్షుడు ఎల్కతుర్తి రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం  విశ్వకర్మ ఆలయ ప్రాంగణం లో విశ్వబ్రాహ్మణులు జెండా ఎగురవేసి విశ్వబ్రాహ్మణుని స్మరించుకున్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఒక హిందూ ఋషి మరియు దైవవాది, కాలజ్ఞాని అని అధ్యక్షులు రాజన్న అన్నారు. మహా క్షేత్రమైన బ్రహ్మంగారి మఠం అనే ప్రదేశంలో వారు నివసించారని, వీరబ్రహ్మేంద్రస్వామి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సమ సమాజ నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘణంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘీయుల సహాయ సహకారాలతో విశ్వకర్మ జయంతిని విజయవంతం చేయడానికి ప్రతి సహయం చేసిన విశ్వబ్రాహ్మణులు వారందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నరసింహ చారి, శ్రీధర్ చారి, మహేష్ చారి, రాజేష్ చారి, హేమంత్ చారి,  శంకరాచారి, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోలో చేరిన అంగన్వాడీలు



**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మామడ మండలంలోని 40 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు టిఎన్జీవో సంఘంలో సభ్యత్వం పొందినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్వాడి టీచర్లు, ఆయాల సమస్యల సత్వర పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.  ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు వంగ వరలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు లీలారాణి, సాయి ప్రియ, స్వరూప, ఉన్నారు.

# ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర జిల్లా కమిటీ సూచన మేరకు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా సేవ పక్షం అభియాన్ వరంగల్ జిల్లా కో కన్వీనర్ కొంతం సంగీత్ ఆధ్వర్యంలో 22వ డివిజన్ పరిధిలోని కెమిస్ట్ భవన్ లో మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, తదితరులు మాట్లాడుతూ ఒక సామాన్యమైన కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోడీ అంచలంచలుగా ఎదుగుతూ మూడుసార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా, మరో మూడుసార్లు భారతదేశ ప్రధానిగా ఎన్నికై సమర్థవంతంగా పరిపాలన అందిస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బాకం హరిశంకర్, తాబేటి వెంకట్ గౌడ్, కనుకుంట్ల రంజిత్ కుమార్, కర్నె రవీందర్, సిద్ధం నరేష్, రఘునారెడ్డి, కూచన క్రాంతి కుమార్, గడల కుమార్, ముంద్రాతి వెంకటేశ్వర్లు గుండా ప్రభాకర్ గుప్తా, కందకట్ల మల్లికార్జున్, విప్ప సుధాకర్, జన్ను సుబ్రహ్మణ్యం, తోట సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

- రక్త దానం చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్17(,జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందుతుందన్నారు. ప్రజల కోసం, దేశం కోసం ఆలోచన చేసే మోదీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రక్తదానం చేసిన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్ లు, పట్టణ, మండల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అంగన్వాడీల శిక్షణ




**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** పోషన్ బి పడాయి బి శిక్షణలో భాగంగా మూడు రోజులపాటు నిర్వహించిన అంగన్వాడీ టీచర్ల శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ శిక్షణలో అంగన్వాడీ కేంద్రాలలో పాటించ వలసిన మెనూ తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ నిర్వహించినట్లు సిడిపిఓ శ్రీలత తెలిపారు. నెలరోజుల పాటు నిర్వహించనున్న పోషణ రోజులను షెడ్యూ ల్ ప్రకారం నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా ఎంపీడీవో రత్నాకర్ రావు పాల్గొని అంగన్వాడి టీచర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్యామల, రజనీ దేవి, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## గ్రామైఖ్య సంఘం సమావేశం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కుశ్నపల్లి గ్రామైఖ్య సంఘ సమావేశం బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామైఖ్య సంఘం అప్పు, పొదుపుపై చర్చించారు. స్త్రీ నిధి రుణాలపై సమీక్షించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు క్రమం తప్పకుండా అప్పు, పొదుపు చెల్లిస్తేనే పావలా వడ్డీ రుణానికి అర్హత సాధిస్తారని, ప్రతి ఒక సంఘం పావలా వడ్డీకి అర్హత సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఐకేపీ సీసీ బొమ్మెన సత్యనారాయణ, వీవోఏ తైదల సమ్మయ్య, గ్రామైఖ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కలియుగ పురుషుడు నరేంద్ర మోడీ

- మోడీ ప్రధాని కావడం దేశ ప్రజల అదృష్టం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి):** భారత దేశాన్ని ఉద్ధరించడానికి పుట్టిన కలియుగ పురుషుడు దైవం నరేంద్ర మోడీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. ప్రియతమ నేత, దేశ ప్రజల ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు బుధవారం బెల్లంపల్లిలో కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో స్థానిక శిశు మందిరంలో విద్యార్థులు, సిబ్బంది మధ్య ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. తాండూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల అధ్యక్షులు భరత్ కుమార్ ఆధ్వర్యంలో రోగులకు, సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడుతూ నరేంద్ర మోదీ ఈ దేశానికి ప్రధాన మంత్రి కావడం దేశ ప్రజల అదృష్టం అని అన్నారు. ఇలాంటి నాయకుడు ఇప్పటి వరకు దేశంలో పుట్ట లేదన్నారు. యావత్ ప్రపంచం మోదీ లాంటి వ్యక్తి వారి దేశానికి ప్రధాని కావాలని కోరుతున్నారని తెలిపారు. అన్ని దేశాల్లో ఆర్థిక సంక్షోభం వచ్చి కొట్టుమిట్టాడు తున్నాయని కానీ భారత దేశాన్ని మోడీ అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని అన్నారు. శ్రీలంక, పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్ లాంటి దేశాల్లో వారి పాలకులను తరిమేశారని అన్నారు. కానీ మన దేశంలో సుస్థిర నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతున్నాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, ఎఫ్సిఐ బోర్డు సభ్యులు పులగం తిరుపతి, జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు శేషగిరి, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి, తాండూరు మండల అధ్యక్షులు భరత్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శీతల్, గోవర్ధన్, రాజులాల్ యాదవ్, పుట్ట కుమార్, ప్రదీప్ , నర్సింగ్, చరణ్, విఘ్నేష్ విజయ్, రాజేశ్వర్, రాములు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**చిట్యాల సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో షేక్ ఇమామ్ బాబా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సిఐ మల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, వివిధ సంక్షేమ హాస్టల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## ఘనంగా ప్రజా పాలన వేడుకలు



**మరిపెడ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న నిర్వహిస్తున్న ప్రజాపాలన వేడుకల సందర్భంగా మరిపెడ మున్సిపల్ అధికారులు మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతోమంది అమరులయ్యారని అమరుల త్యాగ ఫలితమే ఈ స్వరాష్ట్ర తెలంగాణ రాష్ట్రమని అమరులైన తెలంగాణ సాయుధ పోరాట యోధులు రైతాంగ పోరాట యోధులు హక్కుల కోసం రాచరిక వ్యవస్థ కోసం పోరాటం అమరులైన అందరికీ నివాళులు అర్పిస్తున్నామని పోరాట అమరులను ప్రతి సంవత్సరం మనం స్మరించుకోవడం అవసరమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అమరులను స్మరిస్తూ వారికి గౌరవప్రదమైన నివాళులు సమర్పి స్తుంది అన్నారు.

## తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకలు



**పెద్దవంగర సెప్టెంబర్ 17(జనంసాక్షి):** తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకలు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వేణుమాధవ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కిరణ్ ,తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి నిజాం పాలనలో ఉన్న తెలంగాణ.. నిరంకు శత్వాన్ని తెంచుకుని అఖండ భారత దేశంలో కలిసిన రోజు ఈరోజు. తెలం గాణకు స్వేచ్ఛను ప్రసాదించడంలో మన స్ఫూర్తి నాటి సాయుధ పోరాటమే.అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లస్కర్, స్వరూప, రోహిత్ అయ్యప్ప రెడ్డి మధు, యాకయ్య,అశోక్, సోమన్న, అనిల్, రమణ, ప్రశాంత్ సుధాకర్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం




**ఏటూరునాగారం,సెప్టెంబర్ 17(జనంసాక్షి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజా పాలన దినోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక కళాశాల ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని దాని కనుగుణంగా నడుచుకున్నప్పుడే విజయతీరాల వైపు వెళ్తారని విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. అనంతరం అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనను కలిగి ఉండాలని అప్పుడే విజయం వారిని వరిస్తుందని పేర్కొన్నారు. తర్వాత ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, వారు సాగించిన భూ పోరాటములను విద్యార్థులకు వివరించారు. తెలంగాణలో అమరులైన అమరుల సాక్షిగా వారి అడుగుజాడల్లో నడిచి అభివృద్ధి చెందిన తెలంగాణను సాధించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి, ఫాతిమా, సంపత్, రమేష్, భాస్కర్, జీవవేణి, భారతి, శ్రీకాంత్, శ్రీధర్, శేఖర్ అధ్యాపకేతర సిబ్బంది పెద్ద ఎత్తున విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఉల్లాసభరితం చేశారు.

## వైభవోపేతంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు

**నడికూడ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మండలంలోని పలు గ్రామాలలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.నడికూడ మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి ఆధ్వర్యంలో వైభవోపేతంగా స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, విశ్వకర్మ భగవానుడి జెండా ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడు బెజ్జంకి వెంకటయ్య చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి, ప్రత్యేక ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్ రావు హాజరయ్యారు. ఈ వేడుకలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సహాయ కార్యదర్శి బండ్లోజు రమేష్ చారి, కార్యవర్గ సభ్యులు బెజ్జంకి మహేందర్ చారి, కడివెండి కృష్ణ మూర్తి, రాజు చారి, విశ్వబ్రాహ్మణ పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన 69వ ఎస్ జిఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17(జనం సాక్షి):** 69వ ఎస్‌జిఎఫ్ఐ చెన్నారావుపేట, నెక్కొండ జోనల్ స్థాయి క్రీడలు చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అధ్యక్షత వహించారు. ఎస్ జి ఎఫ్ ఐ చెన్నారావుపేట, నెక్కొండ జోనల్ కార్యదర్శి వీరగొని స్వప్న ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులనుద్దేశించి జయ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, సమయపాలన, సహకార భావనలను పెంపొందిస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడలలో కూడా విద్యార్థులు ప్రతిభను నిరూపించుకోవడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. క్రీడలలో ప్రతిభ చూపిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక శక్తి పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ ముందంజలో ఉండాలని సూచించారు.క్రీడల దాత తొగరు చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా ప్రతి విద్యార్థికి తన ప్రతిభను ప్రదర్శించే మంచి అవకాశం లభిస్తుందన్నారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.క్రీడల్లోగెలుపొందిన వారికి మొమెంటో, బహుమతులు, టీ షర్టులను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్‌కంది గోపాల్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, బిక్షపతి, రమేష్, సతీష్, మంజుల, సుజాత, కమలమ్మ, నరసింహ రాములు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వస్త్ నారీ..సశక్త్ పరివార్ అభియాన్' సద్వినియోగం చేసుకోవాలి



**గణపురం, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** :స్వస్త్ నారీ..సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం లో స్పెషలిస్ట్ వైద్యులచే శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని. 17 సెప్టెంబర్ (బుధవారం) నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు దేశ - వ్యాప్తంగా 'స్వస్త్ నారీసశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం అమలు చేయనుందని అనూష వివరించారు. ఒక్కో రోజు ఒక స్పెషలిస్ట్ వైద్యులు ఉండే లా శిబిరాల షెడ్యూల్ రూపొందించడం జరిగిందన్నారు మొదట సీహెచ్సీలు, పీహెచ్సీలు అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో శిబిరాలు కొనసాగుతాయనిఈఎన్టీ, నేత్ర, రక్తపోటు, మధుమేహం, దంత పరీక్షలతో పాటు నోటి, రొమ్ము, ఇతర కేన్సర్, రక్తహీనత, టెలిమానస్, గర్భిణులకు ఆరోగ్యం, సికిల్సెల్ ఎనిమియా తదితర పరీక్షలు పీహెచ్ సీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు అదేవిధంగా ఈ కార్యక్రమం లో భాగంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి ఉన్నవారు పీహెచ్సీలో సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నిర్మల్ డిపో ను ఆకస్మిక తనికి చేసిన ఈడి



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్17,(జనంసాక్షి)** నిర్మల్ ఆర్టీసీ డిపోను బుధవారం కరీం నగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సొలొమాన్ ఆకస్మికంగా తనికి చేపట్టారు. డిపో అభివృద్ధి పై సమీక్షించి,పలు రికార్డులు తనికి చేశారు.యాత్రాధానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.
పేద విద్యార్థులను వికలాంగులను విహార యాత్రలు, తీర్థ యాత్రలు తీసుకు వెళ్లేందుకు స్వచ్ఛంద సంస్థలు, ఎన్.ఆర్.ఐ.లు, దాతలు నాయకులు ఎవరైనా పెద్ద మనసుతో ఆలోచించి పేదలను, వికలాంగులను యాత్ర లకు తీసుకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను బుక్ చేయించి ఉదారతాను చాటుకోవాలని ఆయన సూచించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల ను తనికి చెసారు. ప్రయాణికు లకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని సూచించారు. ప్రయాణికులు కూర్చోవ డానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని, ఫ్యాన్లు ఎల్లప్పుడూ తిరిగేటట్లు చూడాలని సూచించారు.కార్యక్రమములో ఆదిలాబాద్ రీజియన్ డిప్యూటీ ఆర్.ఎం.ఓ.శ్రీహర్ష నిర్మల్ డిపో మేనేజర్ కే.పండరి సహాయ మేనేజర్లు దేవపాల, నవీన్ కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్ మూతపడడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది



**నెరడిగొండ సెప్టెంబర్17(జనంసాక్షి):**గత కొన్ని నెలలుగా మూతపడి ఉన్న ఆధార్ సెంటర్ ను పునః ప్రారంభించాలని బుధవారం రోజున మండల యువకులు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సయ్యద్ కలిమ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్ కార్డులో ఉన్న తప్పులు సరిచేసుకోవాలన్న,కార్డు అప్డేట్ చేసుకోవాలన్న, కొత్తగా పెళ్లైన వారి ఆధార్ కార్డు బదిలీ చేసుకోవాలన్న ఆధార్ సెంటర్ కు వెళ్లాలనుకుంటే గత కొన్ని నెలలుగా ఆధార్ సెంటర్ మూతపడి ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆధార్ కార్డులో ఏమైనా వివరాలు నమోదు చేసుకోవలన్నా ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇచ్చోడ ఆధార్ సెంటర్ ఇటీవల తిరిగి ప్రారంభమైనా నేరడిగొండ ఆధార్ సెంటర్ ఇంకా ప్రారంభం కాకపోవడంతో ఎమ్మార్వోను ఆశ్రయించడం జరిగిందన్నారు.అలాగే మండల జనాభా ప్రాతిపదికన ప్రజల సౌలభ్యం కోసం మరో ఆధార్ సెంటర్,మీ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సాబ్లే సంతోష్ సింగ్ రాథోడ్ రాజశేఖర్ ఏలేటి మనోజ్ రెడ్డి బొంతుకుల శ్రీను కుంచపు గోవింద్ బాక్రే ప్రశాంత్ సురేష్ తగిరే చందర్ సింగ్ తదితరులు ఉన్నారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరిస్తాం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** చెన్నూరు నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రజలకి ఎదురవుతున్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి భవిష్యత్తు కార్యాచరణపై సమావేశం ఏర్పాటు చేసి, నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రణాళిక ప్రాతిపదికన నెరవేరుస్తామని చెప్పారు. అనంతరం గుండెపోటుతో మరణించిన గురుస్ అకాడమి ఛైర్మెన్ బింగి దుర్గాప్రసాద్ గుండెపోటుతో అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్, కమిషనర్ రాజు, రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్, పార్టీ ఇంచార్జీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెల్పూర్‌లో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

## పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు




**గణపురం, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** మండలంలోని చెల్పూర్ లో బుధవారం ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా విమోచన దినోత్సవాన్ని ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి గ్రామస్థులతో కలిసి వేడుకలు నిర్వహించారు. మోడీ జన్మదిన సందర్భంగా మండల అధ్యక్షులు నవీన్ రావు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి హాజరై స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరంఆయన మాట్లాడుతూ రక్తదానం మానవత్వానికి అత్యంత పవిత్రమైన సేవ అని, ఒక బొట్టు రక్తం కూడా ఒకరి ప్రాణాన్ని కాపాడగలదని అన్నారు. అలాంటి సేవను మోడీ జన్మదినం సందర్భంగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, ప్రతి యువకుడు జీవితంలో కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**పెద్దవంగర సెప్టెంబర్ 17(జనం సాక్షి )**దేశానికి దిశా నిర్దేశం చేసి, అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న మహానాయకుడు నరేంద్ర మోదీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము అన్నారు.బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రజాప్రాలను దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు.మండల అధ్యక్షుడు కటోజ్ భాస్కర్ చారీ. ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు, సీడ్స్ , పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రంగు రాము మాట్లాడుతూ..దేశానికి దిశా నిర్దేశం చేసి, అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న మహానాయకుడు నరేంద్ర మోదీ అన్నారు.దేశ అభ్యున్నతికి,వికసిత్ భారత్ లక్ష్య సాధనకు నరేంద్ర మోదీ నాయకత్వం విశేషమైనది. "సబ్కా సాథ్ సబ్కా వికాస్" అనే స్ఫూర్తితో ప్రతి వర్గానికీ మోదీ పాలన చేరువైంది.నియోజకవర్గ యువత భారీగా రక్తదానం చెయ్యడానికి ముందుకు వచ్చారు మరియు యువత వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి అని అన్నారు.తరువాత తొర్రరు పట్టణం విశ్రాంతి భవనంలో రక్తదానం శిబిరంలో పాల్గొని ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ కుమార్,శంకర్,ప్రసాద్, శ్రీకాంత్,శ్రీను,బాలు, అన్వేష్, సాయి,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



దస్తూరాబాద్, సెప్టెంబరు 17 (జనంసాక్షి) : బిజేపి పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు పానుగంటి రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశమంతా స్వాతంత్రం వచ్చిన తెలంగాణాకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిన రోజని అన్నారు.మండల మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్,నిర్మల్ జిల్లా పేరిక సంఘం అధ్యక్షుడు చుంచు భూమన్న జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కొడిమెల లక్ష్మణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**దస్తూరాబాద్, సెప్టెంబరు 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రగామిగా ఎదుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కొడిమెల లక్ష్మణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

## పట్టణంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** రాష్ట్రంలో సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రామకృష్ణాపూర్ పట్టణంలోని పలు పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పలు రాజకీయ పార్టీల కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. స్వరాష్ట్ర సాధన కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలు సైతం పణంగా పెట్టి, రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17 న ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ వేడుకల్లో పలు పార్టీల రాజకీయ నాయకులు, స్వచ్ఛంధ సంస్థల నాయకులు, విద్యాలయ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా దారులుగా ఉండాలి




**ఖానాపూర్ రూరల్ 17 సెప్టెంబర్ (జనం సాక్షి):** ఖానాపూర్ మండలం లోని సత్తనపల్లి రైతు వేదిక లో జన సురక్ష కార్యక్రమం నిత్వాహించారు.నిర్మల్ ఎల్ డి ఎం రాంగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతా కలిగి ప్రధానమంత్రి పి ఎం ఎస్ బి వై మరియు పి ఎం జె జె బి వై ఇన్సూరెన్స్ లు కలిగి ఉండాలని అన్నారు.ఖానాపూర్ ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ ఆనంద్ కిషోర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సుకన్యయోజన ఏ పి వై పెన్షన్ పథకం గురించి వివరించారు.సి ఎఫ్ ఎల్ రాం కిషోర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ రత్నాకర్ రావు,సి డి పి ఓ శ్రీలత,గ్రామ సెక్రటరీ ప్రీతి ,అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితోనే ప్రజాపాలన సాధించుకున్నాం

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి తోనే నేడు ప్రజా పాలన సాధించుకున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధ వారం ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని అభిప్రాయపడ్డారు. సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం ఈరోజు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం అని తెలిపారు. మండల ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారపల్లి రవీందర్, వైనా కుమారస్వామి , చిందం రవి, చింతల రవి పాల్, రాజేందర్, వరదరాజు, కట్టయ్య, సాదు నాగరాజు, రఫీ, మార్కండేయ, చిరంజీవి, మార్కండేయ, వీరన్న, పత్తి శీను, రవి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలు ప్రారంభం

**గూడూరు,సెప్టెంబర్17(జనం సాక్షి):** 69వ,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ గూడూరు మండల స్థాయి కబడ్డీ,ఖో-ఖో,వాలీబాల్ , అండర్ -17సంవత్సరాల బాయ్స్,గర్ల్స్,క్రీడోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులు గూడూరు ఎంఈఓ జె.రవికుమార్, జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,పొనుగోడు హై స్కూల్ హెచ్ఎం.అర్జున్ రావు,ఉపాధ్యాయులు,సదాశివ,శ్రీనివాస్,వ్యాయామ ఉపాధ్యాయులు, మండలంలోని వివిధ పాఠశాలల క్రీడా విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ ఆటల వల్ల మానసిక,శారీరక అభివృద్ధి ఉల్లాసంతో క్రీడల్లో ఉత్తమమైన ప్రతిభ కనబరిస్తే క్రీడా కోటలో కొలువులు సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.



# పదవులు ఊడుతాయని కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం

- సమాధానం చెప్పలేరు కానీ సవాళ్లు చేస్తారా
- మాజీ రైతూ సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే మహేందర్



**రేగొండ సెప్టెంబరు 17( జనం సాక్షి):**అభివృద్ధి పై బీఆర్ఎస్ కార్యకర్తలు అడిగే ప్రశ్నలకు దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్ సవాల్ చేశారు. మండల కేంద్రంలో బుదవారం బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హింగె మహేందర్ మాట్లాడుతూ చెంచిపల్లికి గ్రామానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి కోటి 66లక్షల ఎస్టి, ఎస్డిఎఫ్ నిధులు తీసుకొస్తే ఇప్పుడు ఎమ్మెల్యే సత్యనారాయణరావు మళ్ళీ శంకుస్థాపన చేశారు. ఒకరు తెచ్చిన నిధులకు మళ్ళీ ఎలా శంకుస్థాపన చేస్తారని బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రశ్నిస్తే మాజీ ఎమ్మెల్యే పై అవాకులు చెవాకులు పేల్చుతున్నారన్నారు. ఓకే పనికి రెండు శిలాఫలకాలు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కోటంచ గుడి కోసం 4ఎకరాలు కొనుగోలు చేసింది, ఫంక్షన్ హాల్ , 5గెస్ట్ హౌస్ లు నిర్మించింది రమణారెడ్డి హయాంలోనే అని అన్నారు. రమణారెడ్డి నీ విమర్శిస్తే నీ కాంగ్రెస్ నాయకుల పదవులు ఉంటాయని అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, మాజీ కోఠంచ చైర్మన్ కరుణాకర్ రెడ్డి,జిల్లా నాయకులు రూపిరెడ్డి చంద్రా రెడ్డి, కేటీఆర్ సేన మండల అధ్యక్షులు అనుశ్ రెడ్డి, నాయకులు బాణోతు వినోద్, రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాటారం మండల కేంద్రంలో బిఆర్ ఎస్ ధర్నా దిష్టిబొమ్మ దహనం



**కాటారం సెప్టెంబర్ 17. (జనంసాక్షి)** :మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో నాలుగు మండలాలకు సంబంధించిన కార్యక ర్తలు శ్రీధర్ బాబు దిష్టిబొమ్మను దహనం చేశారు . నిన్న జరిగిన కాంగ్రెస్ కార్యకర్తలు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దిష్టిబొమ్మ దహనం చేశారు. నిరసనగా ఈరోజు టిఆర్ఎస్ శ్రేణులు మంత్రిగారి బొమ్మను అదే రీతిలో దహనం చేశారు . గంట పాటు చౌరస్తాలో ధర్నా చేశారు. మంత్రి నియోజక వర్గం లో రాజకీయ వేడి రగులుతోంది. పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు . కమాన్పూర్ మండలం పెంచికలపేట అంబేద్కర్ విగ్రహ స్థాపన లో జరిగిన వివాదాలు కాటారం మండల కేంద్రంలో పోటీ గా నిర్వహించారు . రాజకీయ రగడ కొనసాగుతా ఉంది. దళిత బహుజన వాదం అనే సిద్ధాంతంతో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేస్తున్న కార్యక్రమాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈరోజుధర్నా చేస్తున్న కార్యకర్తలను పోలీసులు స్టేషన్కు తరలించారు.

## పౌరుల పాలనకు పునాది వేసిన చారిత్రక రోజు

### ప్రిన్సిపాల్ దామెర అనిత

**ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవంలో మహాత్మ జ్యోతిబాపూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత ఉపాధ్యాయునులు విద్యార్థుల సమక్షంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948 తేదీ తెలంగాణ చరిత్రలో మైలురాయి. నాటి నిస్సహాయతను అధిగమించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాస్వామ్య పరిపాలనకు బాటలు వేసిన రోజుగా ఈ దినాన్ని గుర్తించాలి. నిజాం పాలన నుంచి విముక్తి కోసం ప్రజలు చేసిన త్యాగాలను ఈ తరాలు మరిచిపోకూడదు. యువతకు ఈ చరిత్రను స్ఫూర్తిగా నిలపాలని పిలుపునిచ్చారు. మన దేశానికి 1947 లో స్వాతంత్రం వచ్చినప్పటికీ నిజాంచే పాలించబడుతున్న హైదరాబాద్ రాష్ట్రం మాత్రం భారత యూనియన్ లో చేరలేదు. 1948లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, రక్షణ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో ఆపరేషన్ "పోలో" చర్య నిర్వహించి హైదరాబాద్ రాష్ట్రాన్ని 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్ లో చేర్చారు. అందువల్ల మనం మీ ఉత్సవాన్ని జరుపుకుంటున్నామని పిల్లలకు వివరించారు.





## అఖండ భారత్ నిర్మాణమే నరేంద్ర మోడీ లక్ష్యం

**నల్లబెల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**అఖండ భారత్ నిర్మాణమే దేశ ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వినయ్ గౌడ్ మాట్లాడుతూ 75 సంవత్సరాల భారత రాజకీయ చరిత్రను తిరగరాసి గాండీల కుటుంబాన్ని గాంధీల కుటుంబంగా మార్చుకొని చలామణి అవుతున్న వారి రాజకీయ పునాదులను పెకిలించిన భారతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ అని కొనియాడారు. భారత దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండే భారత దేశ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాడని తెలిపారు. భారతదేశ ప్రతిష్టను ప్రపంచ దేశాల నలుమూలల వ్యాపింపజేస్తూ గర్వించదగ్గ దేశంగా తీర్చిదిద్దాడని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శ తడుక అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి గౌడ్, గుర్రపు నరేష్, భూక్య మైబు, కృష్ణ గౌడ్, రాజు, మనోహర్, వెంకటేశ్వర్లు, కోటి, చిరంజీవి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### ఇద్దరికీ తీవ్ర గాయాలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17(జనం సాక్షి):** రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ: కొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన చెన్నారావుపేట గ్రామ శివారులోని పెట్రోల్ పంపు వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గొల్లపల్లి గ్రామానికి చెందిన బ్యాంకు ఉద్యోగి భూక్య శ్రీకాంత్ తన ద్విచక్ర వాహనంపై గొల్లపల్లి నుండి నర్సంపేటకు వెళ్తున్నాడు. నెక్కొండ మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పాల వ్యాపారి జరుపుల సారయ్య నర్సంపేట నుండి తిరిగి సీతారాంపురం గ్రామానికి వెళుతున్నాడు. చెన్నారావుపేట గ్రామ శివారులోకి రాగానే పెట్రోల్ పంపు సమీపంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ:కొన్నాయి. ఈ ప్రమాదంలో శ్రీకాంత్ కు కాలికి, సారయ్యకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం 108 వాహనంలో నర్సంపేటకు తరలించారు.

# లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ, సభను జయప్రదం చేయండి



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 17(జనం సాక్షి) :**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద బోడ రమేష్ నాయక్ అధ్యక్షతన మానుకోట జిల్లాలో ఉన్నటువంటి అన్ని కుల సంఘాలు విద్యార్థి ఉద్యోగ యువజన నిరుద్యోగ రాజకీయ మహిళా వర్తక వ్యాపార కార్మిక కళాకారులు సాదు సంఘాలు కలిసి మానుకోట లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జెఎసి ఆధ్వర్యంలో రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ విగ్రహం ముందు లంబాడీల ఆత్మగౌరవ శాంతియుత ర్యాలీ సభ కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ లంబాడీలు వలసవాదులు కాదు లంబాడీలు మూలవాసులు అని, భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే లంబాడీలకు ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉన్నది. అప్పటి బ్రిటిష్, నిజాం పాలన కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నారు. లంబాడీల చరిత్ర తెలియని కొంతమంది లంబాడీల వ్యతిరేక శక్తులు వారి వ్యక్తిగత స్వార్థం కోసం, వారి యొక్క రాజకీయ లబ్ధి కోసం ఉద్దేశపూర్వకంగానే లంబాడీలపై దృశప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా అన్నదమ్ములు లాగా కలిసిమెలిసి ఉన్న లంబాడి, ఆదివాసి గిరిజన సోదరుల మధ్యలో చిచ్చుపెట్టి లేని వైరం సృష్టిస్తున్నారని అన్నారు. వారి కుట్రలను తిప్పి కొట్టడానికి లంబాడీల జీవన విధానాని, లంబాడీల చరిత్రను గిరిజన ఆదివాసి సోదరులతో పాటు యావత్ సమాజానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా పోరాటాల గడ్డ అయిన మానుకోటలో ఈనెల 28వ తేదీన వేల మందితో శాంతియుత ర్యాలీ మరియు సభను ఏర్పాటు చేయబోతున్నాం. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర, దేశ వ్యాప్తంగా ఉన్న లంబాడీలు రాజకీయ పార్టీలకు, అతీతంగా వివిధ సంఘాలకు అతీతంగా స్వచ్ఛందంగా కదం తొక్కుతూ తండోపతండాలుగా మానుకోటకు తరలివచ్చి ఈ సభను విజయవంతం చేసి లంబాడీల ఐక్యతను దేశవ్యాప్తంగా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు ధరావత్ వెంకన్న నాయక్, బోడ లక్ష్మణ నాయక్ రాజ్ కుమార్ జాదవ్ నాయక్, గుగులోతు భీమా నాయక్, వీరు నాయక్, హోలియా నాయక్, వెంకన్న నాయక్, మోతిలాల్ నాయక్, చక్రు నాయక్, సురేష్ నాయక్, బిచ్చు నాయక్, మోహన్ నాయక్, రవికుమార్ నాయక్, నందులాల్ నాయక్, సిద్దు నాయక్, దాము నాయక్, చందులాల్ నాయక్, రామ్ చందర్ నాయక్, బాలాజీ నాయక్, రాము నాయక్, శ్రీను నాయక్, రాందాస్ నాయక్, హరి నాయక్, మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం




## ఎమ్మెల్యే జీఎస్సార్, కలెక్టర్ రాహుల్ శర్మ

చిట్యాల సెప్టెంబర్ 17 (జనంసాక్షి) సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్య సమ సమాజం రూపు దిద్దుకుంటుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం మండలంలోని జూకల్లు రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస మహోత్సవాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చేనెల 16వ తేదీ వరకు జరగనున్న పోషణ మహోత్సవాలలో ప్రతి ఇంటిని సందర్శించి పోషన్ లోపం ఉన్న గర్భిణీ లను, తల్లులను, చిన్నారులను గుర్తించి ఆరోగ్యవంతులుగా చేయడం ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పిల్లలు ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నెల రోజులు కార్యక్రమాలను పక్కగా నిర్వహించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన అంగన్ వాడి భవనాలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందని , ఎలాంటి లోటు రాకుండా చూస్తామన్నారు. పిల్లలకు సక్రమంగా పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బందిపై ఉందని సూచించారు. చిన్నతనం నుండే ఆరోగ్యానికి చక్కటి పునాది ఉండాలని అందుకు చిన్నప్పుడు నుంచి ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పోషణలోపం వల్ల చిన్నతనం నుండే వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన పటిష్టమైన సమాజ రూపుదిద్దుకుంటుందని సూచించారు.-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పోషణ లోపం లేని జిల్లాగా తయారు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామం మండలం జిల్లాస్థాయిలో పోషణ మాసోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించాలని తెలిపారు. స్థానికంగా లభ్యమయ్యే ఆహార పదార్థాలపై ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి పోషణ లోపాన్ని అధిగమించే విధంగా చర్యలు చేపట్టాలని,జాతీయ న్యూట్రిషన్ కింద పోషణ మాసోత్సవంలో గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు, చిన్నారులకు బలవర్ధకమైన పోషకాహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల డేటా ఉందని గత ఆరు నెలల నుండి పర్యవేక్షించి పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పోషన్ లోపం ఉన్న చిన్నారులు గుర్తించి ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని ఆయన సూచించారు .అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, కిషోర బాలికలకు పల్లి, మిల్లెట్ పట్టీలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ,మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, తాసిల్దార్ షేక్ ఇమామ్ బాబా,ఎంపీడీవో జయశ్రీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి జిల్లా నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన వేడుకలు



**బోథ్, సెప్టెంబర్ 17(జనంసాక్షి)**మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విమోచన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అలాగే వివిధ ప్రభుత్వ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో వేడుకలను జరుపుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం



**దస్తురాబాద్,సెప్టెంబర్ 17(జనం సాక్షి) :**మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఏపిడి నాగవర్ధన్ మాట్లాడుతూ లబ్ధిదారులు మొదటి దశ పనులను పూర్తి చేయాలని అన్నారు. బిల్లుల విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇల్ల నిర్మాణాలపై పర్యవేక్షణ చేపట్టి నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బత్తుల విశ్వంబర్,ఎంపిడిఓ సునీత,ఎంపీఓ రమేష్ రెడ్డి, ఐకేపీ ఏ పి డి చరణ్ దాస్, ఏ పి యం గంగాధర్, ఏ పి వో రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

## రక్త దానం చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్17,( జనంసాక్షి)** నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందుతుందన్నారు. ప్రజల కోసం, దేశం కోసం ఆలోచన చేసే మోదీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రక్తదానం చేసిన నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్ లు, పట్టణ, మండల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**కడెం: సెప్టెంబర్ 17(జనం సాక్షి)** కడెం మండల కేంద్రంతోపాటు మం డలం లోని పలు గ్రామాలలో ,ప్రభుత్వ కార్యాలయాల్లో, కళాశాలలో, పాఠశాలలలో బుధవారం రోజున పలువురు అధికారులు నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రభాకర్, నచ్చన్ ఎల్లాపూర్ గురుకుల పాఠశాల లో ప్రిన్సిపల్ శకుంతల, లింగాపూర్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు బచ్చు వెంకటరమణ, మాసాపేట గ్రామంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కే రాజేశ్వర్ మరియు తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ,గ్రామాలలో పలు నాయకులు త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు.

# నీరుకుళ్ళలో ఘనంగా విశ్వకర్మ జయంతి



**ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సలేంద్ర వినోదాచార్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తొలుత విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు భక్తులు విశ్వకర్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత యజ్ఞ హెూమాదులు వేదమంత్రోచరణల మధ్య ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా విశ్వకర్మ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉప్పునూతల అన్నమాచారి, కోశాధికారి పొనుగోటి శ్రీనివాస్, సంఘ సభ్యులు పొనుగోటి సత్యనారాయణ, ఉప్పునూతల కోటిలింగాచారి ,పొనుగోటి రాజేశ్వర చారి ,ఉప్పునూతల బ్రహ్మచారి,కార్యవర్గ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పాటు అనేక మంది పోరాటాల ఫలితం

- ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి

**భూపాలపల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం జనరల్ మేనేజర్ ఎ. రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. జిఎం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ. 1948లో నిజాం పాలన నుండి హైదరాబాద్ రాష్ట్రం విముక్తి పొంది, భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రాత్మక రోజును స్మరిస్తూ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు, సామాన్య



ప్రజలు చేసిన త్యాగాలు మరువలేనివి, అని నిజాం పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాలు చేసిన వీరుల రక్త త్యాగాల ఫలితమే ప్రజా పాలన దినోత్సవం మనకు స్వయం పాలన, ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేస్తుందని అన్నారు. మనం మన సంస్థకి సంక్షేమం కోసం, పారదర్శకమైన పాలన కోసం నిరంతరం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీయం, (ఐ ఈ డి) జోతి, ఏజీఎం సివిల్ రవికుమార్, ఏ జి యం ఇ, యం మాల ఎర్రన్న, ఎన్విరాల్ న్మెంట్ అధికారి, టి. పోశ మల్లు, డీజీఎం ఫైనాన్స్, రాజేశ్వర్, డీజిఎం క్వాలిటీ, కృష్ణ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సర్వే అధికారి, సైలెంద్ర కుమార్, పర్చేస్ అధికారి, ప్రదీప్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి, మోట పలుకుల రమేష్, ఐ ఎన్ టి యు సి ప్రతినిధి, రమేష్, అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

ఉన్న 85,083 మంది మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణి కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. ఈ వేడుకల్లో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పి నరేష్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై గీతాలు ఆలపించారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన స్వచ్ఛత హీ సేవ 2025 వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేపించారు.



## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈఓ

**కాళేశ్వరం , సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలను , పూసుకుపల్లి , పలుగుల లోని పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సంఘర్షణలో ఆయన పాఠశాలల లోని రికార్డులు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆయన వెంట ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, కిషన్ రెడ్డి ,ఉన్నత పాఠశాల హెచ్ఎం అన్నపూర్ణ ,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రమాదేవి ,ఉపాధ్యాయులు రాజేందర్ శ్రీధర్ ,శ్యామ్ సి ఆర్ పి లు సతీష్ ,బాలయ్య ఉన్నారు.

## నిర్లక్ష్యంతో నీటి వృథా

**భీమదేవరపల్లి సెప్టెంబర్:17(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండల కేంద్రంలోని బుధవారం ముల్కనూరుకు వెళ్లే మెయిన్ రహదారి పక్కనే ఉన్న భారీ వాటర్ ట్యాంక్ పైపు లీకేజ్ కావడంతో నీరు వృథాగా పారిపోతున్న అధికారులు మాత్రం చూడనట్టే వ్యవహరిస్తున్నారని స్థానికులు ప్రజలు దృశ్యం ఇప్పుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో మహిళలు బిందెడు నీటి కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే, మండల కేంద్రంలోనే ఇలా విలువైన త్రాగునీరు వృథా కావడం ప్రజలకు బాధ కలిగిస్తోంది అని అనుకుంటున్నారు. ప్రజలు చెబుతున్నదేమిటంటే ఒక మండల కేంద్రంలోనే అధికారులు ఇలా నిర్లక్ష్యం వహిస్తే మిగతా గ్రామాల్లో పరిస్థితి ఏంటి? అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయి?అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు లీకేజీ సమస్యను పట్టించుకోకపోవడంతో వందల లీటర్ల నీరు వృథా అవుతోంది. త్రాగునీటి కొరతను ఎదుర్కొంటున్న ఈ సమయంలో ఇంత నిర్లక్ష్యమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోవాల్సిన అధికారులు సమస్యను గమనించకపోవడం పట్ల ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.



# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** వాస్తు శిల్పి, ప్రతిమ శాస్త్ర పితామహుడు విరాట్ విశ్వకర్మ అని ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ.... విశ్వకర్మలు దేశానికి చెందిన సుందర నగరాలను, శిల్పకళా సౌందర్యాలను అద్భుతంగా తీర్చిదిద్దిన వారని అన్నారు. సమాజంలో మనుషులు సుఖంగా



జీవించడానికి అవసరమైన అన్ని రకాల పనిముట్లను, వస్తువులను తయారు చేసే విశ్వకర్మలకు సమాజంలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. మన సంస్కృతిలో విగ్రహాల రూపకల్పనపై భావితరాలకు దిశా నిర్దేశం అందించిన మహనీయుడు విరాట్ విశ్వకర్మ అని, విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం, విశ్వకర్మ వారసులు విజయ్ కుమార్, రమేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రానికి బస్ సౌకర్యం కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్

**టేకుమట్ల సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలంలోని వెల్లంపల్లి, కుందనపల్లి, గుమ్మడవెల్లి,ఎంపేడు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ. అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెల్లంపల్లి, కుందనపల్లి, గుమ్మడవెల్లి, ఎంపేడు గ్రామాల ప్రజలకు బస్ సౌకర్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెకు బస్ సౌకర్యం కలిపిస్తామని ప్రగల్బాలు పలికిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందని, మండల కేంద్రానికి బస్ సౌకర్యం లేక వెల్లంపల్లి, కుందనపల్లి, గుమ్మడవెల్లి, ఎంపేడు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్,వివిధ అవసరాల నిమిత్తం టేకుమట్ల మండల కేంద్రానికి చేరుకోవాలంటే ప్రయివేట్ వాహనాలు ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించిందని, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వారు మండల కేంద్రానికి చేరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి మండల కేంద్రానికి బస్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## పాలకుర్తిలో అభివృద్ధి శూన్యం

- కాంగ్రెస్ కు ఏటీఎంలా రిజర్వాయర్లు
- బీజేపీ నాయకుడు రామ్మోహన్ రెడ్డి

**పాలకుర్తి, సెప్టెంబర్ 17(జనంసాక్షి)** రెండేళ్లుగా అభివృద్ధి లేక పాలకుర్తి ప్రాంతం పూర్తిగా వెనుక బడిందని, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలకుర్తి. చెన్నూరు. రిజర్వాయర్లు మాజీ మంత్రి దయాకర్ రావు కు ఏటీఎంలా ఉపయోపడ్డాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి. ఝాన్సీ రెడ్డి రిజర్వాయర్లకు రూ. 450 కోట్ల నుంచి రూ. 1000 కోట్లకు పైగా అంచనాలు పెరిగాయంటే దీనిని ప్రజలు ఎట్లా అర్థం చేసుకోవాలో అని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ ప్రాంతం అభివృద్ధిపై ఎన్నికల మేనిఫెస్టో పొందుపరిచారని వాటిలో ఏ ఒక్కటి కూడా ఇప్పటి వరకు అమలు చేసిన పాపాన పోలేదని అన్నారు. పాలకుర్తిలో ఏ ఒక్కటి కూడా ఇప్పటి వరకు అమలు చేసిన పాపాన పోలేదని అన్నారు. పాలకుర్తిలో ఆరు నెలల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరి చేస్తానని చెప్పి మరిచి పోయారని విమర్శిం చారు.

## ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

నిలిచిందని గుర్తుచేశారు. వచ్చే ఏడాది పదవ తరగతి విద్యార్థులు10/10 సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.తన బాల్యంలో గురువుల ప్రోత్సాహం వల్లే ఎదగగలిగానని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,గురు బ్రహ్మ గురు విష్ణు,గురు దేవో మహేశ్వరః%ొ%అంటూ ప్రసంగం ప్రారంభించిన ఎమ్మెల్యే,నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక భూమిక పోషిస్తున్నారని చెప్పారు.నేటి విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అపూర్వమని అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ నిర్మల్ జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలపాలని కోరారు.అనంతరం జిల్లాలో విద్యారంగంలో విశేష సేవలందించిన పలువురు ఉపాధ్యాయులకు శాలువాలు, ప్రశంసపత్రాలు,జ్ఞాపికలు అందజేస్తూ ఘనంగా సన్మానించారు.అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వెల్మల్ బొప్పారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాసిన అంకురాలు-2 అనే కథల పుస్తకాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,జిల్లా విద్యాధికారి భోజన్న, అధికారులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పురస్కార గ్రహీతల కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నిర్మల్ రూరల్,సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా నర్సాపూర్'జి'మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్యంగా మహిళలకు పోషణ,ఆనారోగ్య పరమైన సమస్యలపై అవగాహన కల్పించడం కోసం ప్రారంభించినట్లు తెలిపారు.ప్రజలకు ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలని సూచించారు.ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని,మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.అనంతరం ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించి రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రాజేందర్,జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ గోపాల్ సింగ్,వైద్యులు డా.ప్రమోద్ చంద్ర రెడ్డి,డాక్టర్ సురేష్, వైద్యాధికారులు,మండల బీజేపీ నాయకులు నరేందర్,శ్రీకాంత్ రెడ్డి, దత్తురాం పాల్గొన్నారు.

# వరంగల్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** వరంగల్ ఓ సిటీ ఎదురుగా గల మైదానంలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన



దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి మంత్రి కొండా సురేఖ ప్రసంగించారు. అంతకుముందు "విశ్వకర్మ జయంతి సందర్భంగా ఐడిఓసిలో మంత్రి కొండా సురేఖ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి , డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఆర్డీఓ , పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాన్నను ఆదరించారు.. నన్ను ఆశీర్వదించండి

- నూకల నరేష్ రెడ్డి తనయుడు అభినవరెడ్డి



**మరిపెడ సెప్టెంబర్ 17( జనంసాక్షి) :** నూకల నరేష్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవం ఏర్పాట్ల సందర్భంగా నూకల నరేష్ రెడ్డి ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో అభినవ రెడ్డి మాట్లాడుతూ నూకల నరేష్ రెడ్డి వారసత్వాన్ని ఆయన తనయుడు గా రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తానని నాన్నను ఆదరించారు నన్ను ఆశీర్వదించండి అని నరేష్ రెడ్డి రాజకీయాల్లో ప్రతి ఒక్కరికి వెన్నంటే ఉండే వాడని ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తిత్వం నరేష్ రెడ్డిదిఅని. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా నరేశ్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఈనెల 23న జరుపుతున్నట్టు తెలిపారు. ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని అభినవ్ రెడ్డి కోరారు. నరేశ్ రెడ్డి తనయుడిగా ఆయన రాజకీయ వారసత్వానికి పుణికి పుచ్చుకొని కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉంటానని అభినవరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంట బండి వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, మురలీధర్ రెడ్డి, అంబరీష, రాంలాల్, పలువురు రాజకీయ వ్యక్తులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి

**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవాన్ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలో మొట్టమొదటిసారిగా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బ్రహ్మంగారి ఆలయంలో తోగిటి సునంద జగన్ దంపతుల సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహానికి మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ముమ్మాటికి విద్రోహ దినమే



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 17(జనం సాక్షి):** సెప్టెంబర్ 17 విలీనం కాదు, విముక్తి కాదు, ప్రజా పాలన కాదు, సమైక్యత కాదు ముమ్మాటికి విద్రోహ దినమే అని టి పి టి ఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయం మహబూబాబాద్ లో జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో మైస శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న 500 సంస్థానాల్లో తెలంగాణ కాశ్మీర్ సంస్థానాలు భారత్లో విలీనం కాలేదని, దోపిడీకి ప్రతిరూపాలుగా ఉంటామని ముఖ్యంగా నైజాం ప్రకటించాడని నైజాము దేశ్ముకులు నెహ్రూ పటేల్ సైన్యాలు కుమ్మక్కై ద్రోహం తలపెట్టారని అన్నారు. ఈ సదస్సులో డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎస్ డి ఎల్ సి కార్యదర్శి హలావత్ లింగ్యా ప్రసంగించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, జడ సత్యనారాయణ, గుజ్జుదేవేందర్, పుల్లన్న, యాకన్న, రాకేష్, తోకల వెంకన్న,ఐడంపాక శ్రీశైలం, తుడుం వీరభద్రం,చారి హరీష్,తోకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్17 (జనంసాక్షి) :** జిల్లా కలెక్టరేట్లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసంగిస్తూ, జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు. అనంతరం భారీ వర్షాల కారణంగా పశువులను కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయ పత్రాలను అందజేశారు. స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛోత్సవ్ – పక్షోత్సవ్' కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు.

వేడుకల అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్న చైర్మన్, ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థంగా వ్యవహరించిన జిల్లా అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్



కుమార్, ఏఎస్పీ రాజేష్ మీనా, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గూడూరు,సెప్టెంబర్17(జనంసాక్షి):** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగ భవాని,ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీవో సత్యనారాయణ,గ్రామ పంచాయతీలో కార్యదర్శి అశోక్,ఎస్టిఓ లో రఫీ,వివిధ ప్రభుత్వ శాఖలల్లో ఆయా అధికారులు ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగరావేసినారు.

**దస్తురాబాద్,సెప్టెంబరు 17 (జనంసాక్షి):** మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బత్తుల విశ్వాంబర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సునీత, జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి గంగాధర్, ఆయా కార్యాలయంలో శాఖ అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.





## భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**మహదేవపూర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి).** బిజెపిపార్టీ మండల శాఖ అధ్యక్షులు రామ్ శెట్టి మనోజ్ నాయకత్వంలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై బుధవారం మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ సామాజిక వైద్యశాల సూపరిండెంట్ విద్యావతి తోపాటు బిజెపిపార్టీ నాయకులు హాస్పటల్లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు రామ్ శెట్టి మనోజ్. మండల ప్రధాన కార్యదర్శులు. బల్లశ్రావణ్ కుమార్ లింగంపల్లి వంశీధర్ రావు .కోశఅధికారి పూర్ణచంద్ర కార్యదర్శి సంతోష్ కి మోర్చా మండల అధ్యక్షులు ఓడేటి బాల్ రేడ్డి. మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య. కొక్కు రాకేష్ పోత మనోజ్ కోసం సందేశాయి కార్యకర్తలు పాల్గొన్నారు.


**రాయపర్తి,సెప్టెంబర్ 17(జనంసాక్షి):** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నరేంద్ర మోడి జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు, రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్లకొండ రవి,బిజెపి జిల్లా నాయకులు గడ్డం నరేందర్,కనిగంటి కృష్ణారెడ్డి, శ్రీరాముల మురళి మనోహర్,యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్, మందపురి రాజు,మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్,జిల్లా అధికార ప్రతినిధి యువమోర్చా పెండ్యాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.





## వైద్య సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి...

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సరోజ**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17(జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మాతృ వందన పథకం కింద ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు మహిళలకు, గర్భిణీ స్త్రీలకు, కిషోర బాలికలు, శిశువులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సరోజ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దంతవైద్య నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసినట్లు తెలిపారు.

ప్రత్యేక ఆరోగ్య శిబిరాల నిర్వహణలో భాగంగా ఈ నెల 19న వసంతకుమారి చర్మవ్యాధి నిపుణులు, 22న సన్నుతి గైనకాలజిస్ట్, 23న వాసవి ఈఎన్ టి, 24న తేజశ్రీ కంటి వ్యాధుల నిపుణులు, 25న రాజశేఖర్ పెడియాట్రిక్, 26న రవితేజ జనరల్ మెడిసిన్, 29న కృష్ణశ్రీ సైకియాట్రిక్, అక్టోబర్ 1న తేజశ్రీ కంటి వ్యాధుల నిపుణులు అందుబాటులో ఉంటారని ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు భరత్ రెడ్డి, స్వాతి, సి హెచ్ ఓ భద్రయ్య, హెల్త్ సూపర్ వైజర్లు కీర్య, ప్రేమలత, సువార్త, స్టాఫ్ నర్సు ఎస్తేరు బేలుహ, ఫార్మసిస్ట్ లీలారాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొప్పూర్లో సఖి అవగాహన



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామంలోని వివో కమ్యూనిటీ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ,సర్వోదయ సంస్థ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం సఖి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన తప్పనిసరి ఉండాలని చెప్పారు. గృహహింస లైంగిక వేధింపులు పనిచేసే చోట వేధింపులు,అత్యాచారాలు వంటి సమస్యల సమయంలో బాధితులకు తక్షణ రక్షణ,న్యాయం అందించడంలో సఖి సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సఖి కేస్ వర్కర్ భారతి, జెఆర్పి స్వరూప,సిఎ కొమ్ముల స్వరూప,వివో అధ్యక్షురాలు గడిపి బేబీ,బాకీ ఐలమ్మ, కొమ్ముల సంధ్య,గడిపి సుగుణ పాల్గొన్నారు.